RNI NO.TELTEL/2022/83842

PRABHATA GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 237 | సంపుటి 4 | ఆదివారం | 17-05-2026 | పేజీలు 4 | వెల 3/-

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

# సమర్థనీయం కాదు..

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సీఎం రేవంత్ తీవ్ర అభ్యంతరం
- సామాన్యులు, మధ్యతరగతిపై భారీ భారం పడుతుందని ఆందోళన
- 'ఆత్మనిర్భర్ భారత్' కేవలం నినాదంగా మిగిలిందని విమర్శ
- చిన్న పరిశ్రమలు, యువత ఉపాధి దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- ఎన్నికల ముందు ఒక మాట.. తర్వాత మరో మాట అంటూ కేంద్రంపై మండిపాటు
- పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్

2



దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపుతూ అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. ఇంధన ధరల పెంపు ప్రభావం కేవలం రవాణా రంగానికే పరిమితం కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, నిత్యావసర సరుకుల ధరలు, చిన్న వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఫలితాలు వచ్చిన కొద్ది రోజులకే ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి ప్రజలపై భారాలు మోపడం సరికాదని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఎం డిమాండ్ చేశారు. — ప్రభాతగమనం, హైదరాబాద్

## జూన్ 15 నుంచి తెలంగాణలో

# ఎస్ఐఆర్ ప్రక్రియ




- జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ ఓటర్ల ధృవీకరణ
- ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫామ్ లు అందజేయనున్న బీఎల్ వోలు
- జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల
- ఆన్ లైన్ లోనూ ఎన్యుమరేషన్ కు అవకాశం
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

2

ఓటరు జాబితాలో అనర్హులను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ వోలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను వెరిఫై చేస్తారని చెప్పారు. — ప్రభాత గమనం, హైదరాబాద్

# చట్టం ముందు అందరూ సమానులే

- విలువలకు పట్టం కట్టిన కేంద్రమంత్రి బండి సంజయ్
- తన కుమారుడిని పోలీసులకు అప్పగించి సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం..
- రాజకీయ బలంతో కేసుల మాఫీ సంస్కృతికి స్వస్తి



2

రాజకీయాల్లో నైతిక విలువలు, చట్టబద్ధత అనేవి కేవలం వేదికల మీద చెప్పే మాటలు కావని, అవి ఆచరణలో చూపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరూపించారు. తన కుమారుడు సాయి భగీరథ్ పై నమోదైన కేసు విషయంలో ఆయన తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అధికార బలంతో కేసులను నీరుగార్చే ప్రయత్నం చేయకుండా, స్వయంగా తన కుమారుడిని పోలీసులకు అప్పగించడం ద్వారా ఆయన రాజకీయాల్లో ఒక అరుదైన ఉదాహరణగా నిలిచారు.

## ఫ్రీగా సెల్ ఫోన్ పంపించి

# రూ.77.75 లక్షలు టోకరా..!

- కొత్త తరహా సైబర్ మోసాలకు తెరలేపిన కేటుగాళ్లు
- మొబైల్ పార్సిల్ తో వ్యాపారిని బురిడీ కొట్టించిన నిందితులు
- ఎస్ ఎంఎస్ ఫార్వార్డింగ్ యాప్ తో ఖాతాల నుంచి డబ్బుల దోపిడి
- రూ.50 లక్షల క్రెడిట్ కార్డు మంజూరు పేరుతో వ్యాపారికి వల
- రూ.77.75 లక్షలు కాజేసిన ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్
- పశ్చిమ బెంగాల్ లో నిందితులను పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

2

ప్రభాత గమనం, హైదరాబాద్ :

సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు ఓటీపీలు, వాట్సాప్ లింకులు, ఫేక్ కాల్స్ ద్వారా ప్రజలను మోసం చేసిన కేటుగాళ్లు ఇప్పుడు నేరుగా మొబైల్ ఫోన్లనే పార్సిల్ పంపించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. తాజాగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరిగిన ఘటన పోలీసులనే విస్మయానికి గురిచేసింది. మాదాపూర్‌కు చెందిన 44 ఏళ్ల వ్యాపారవేత్త విజయ్ కుమార్‌ను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు, అతనికి ఫ్రీగా ఓ బ్రాండ్ న్యూ మొబైల్ ఫోన్ పంపించి ఏకంగా రూ.77 లక్షల 75 వేల 451 రూపాయలు కాజేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. — మిగతా 2వ పేజీలో

## పొదుపు మంత్రంతో

# దేశాభివృద్ధి ఎలా సాధ్యం?

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం
- ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలి
- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసన



04

## వీడిన జవహర్‌నగర్

# దోపిడీ కేసు మిస్టరీ



2

- 72 గంటల్లోనే నేపాలీ ముఠా అరెస్ట్!
- వృద్ధ దంపతులకు మత్తు ఇచ్చి, కట్టేసి 60 తులాల బంగారం దోపిడీ
- యూపీ సరిహద్దుల్లో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు

# సమర్థనీయం కాదు..



- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సీఎం రేవంత్ తీవ్ర అభ్యంతరం
- సామాన్యులు, మధ్యతరగతిపై భారీ భారం పడుతుందని ఆందోళన
- 'ఆత్మనిర్భర్ భారత్' కేవలం నినాదంగా మిగిలిందని విమర్శ
- చిన్న పరిశ్రమలు, యువత ఉపాధి దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- ఎన్నికల ముందు ఒక మాట.. తర్వాత మరో మాట అంటూ కేంద్రంపై మండిపాటు
- పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్

ప్రభాత గమనం, హైదరాబాద్ :

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని, ఇది సామాన్య ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపే చర్య అని విమర్శించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో స్పందించిన సీఎం, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం కేవలం రవాణా రంగానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా అన్ని రంగాలపై పడుతుందని పేర్కొన్నారు. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడుతుందని తెలిపారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి, పేద ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, మరింత భారాలు మోపడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

### మోడీ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం

మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత ఆర్థిక విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆత్మనిర్భర్ భారత్' పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నప్పటికీ అది కేవలం ఓట్లు రాబట్టే నినాదంగా మాత్రమే మిగిలిపోయిందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఫలితాలు తీసుకురావడంలో ఆ విధానం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వరుసగా దెబ్బతింటున్నాయని, వేలాది మంది యువత ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి గ్యారెంటీ లేని పరిస్థితి నెలకొన్నదని, రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. గత పదేళ్లుగా రూపాయి విలువ క్రమంగా పడిపోతూనే ఉందని, ఇప్పుడు ఆ పరిస్థితి మరింత ఆందోళనకర స్థాయికి చేరుకుందని వ్యాఖ్యానించారు.

### యుద్ధాన్ని సాకుగా చూపి ధరల పెంపు

ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ప్రజల నడ్డి విరచడమేనని సీఎం మండిపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, ప్రజలపై ఈ విధంగా భారం మోపడం ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు.

ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికల సమయంలో ఇంధన ధరలు పెంచబోమని కేంద్ర ప్రభుత్వం పదేపదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన పది రోజులు కూడా గడవకముందే లీటరుకు రూ.3కు పైగా పెంచడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఒక మాట చెప్పి, తర్వాత మరో విధంగా వ్యవహరించడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు.

### వెంటనే ధరల పెంపు ఉపసంహరించుకోవాలి

కేవలం ఎన్నికల లబ్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇస్తోందనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోందని సీఎం పేర్కొన్నారు. ఇది ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసే చర్యగా నిలుస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.



## సైకిల్ పై ప్రయాణం..

- ఇందనం ఆదాపై అవగాహన పెంచుతున్న గడ్డం వెంకటేష్

మహబూబాబాద్, మే 15(ప్రభాత గమనం):

ఇందనం ఆదా చేద్దాం భవిష్యత్ తరాలకు భరోసా ఇద్దాం అని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ అనే ఓ ప్రైవేటు ఉద్యోగి తన రోజు వారి దినచర్యలో భాగంగా నెక్కొండ నుండి కోమటిపల్లి, కోమటిపల్లి నుండి నెక్కొండ తన పెట్రోల్ వాహనాన్ని పక్కన పెట్టి సైకిల్ పై సవారి చేస్తూ "నీ దారి పూల దారి పోవోయి బాటసారి నీ ఆశలే ఫలించగా మోగించు విజయభేరి" అంటూ పాటలు పాడుతూ తన పనులు కొనసాగించుకోవడం పలువురిని అకర్శించింది. ఈ సందర్భంగా గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ..ప్రతీ ఒక్కరూ అవసరం ఉన్నా లేకున్నా చిన్న చిన్న పనులకు వాహనాలపై తిరుగుతూ పల్లెల్లో సైతం ఇంటింటికీ రెండు మూడు వాహనాలు తయారయ్యాయని తెలిపారు. ఇందనం లోటు తో పాటు పర్యావరణం దెబ్బ తీస్తున్నాం అందుకే ఇప్పుడు రాబోవు భయంకరమైన విపత్తు ఎల్ నీనో ను చూడబోతున్నాం అని తెలిపారు. తర్వాత మనకు నిత్య అవసరాలైన విద్యుత్, నీరు, గాలి అన్నింటిపై ప్రభావం పడనుందని వీటిపై అవగాహన కల్పించేందుకే ఈ సైకిల్ సవారి చేసి దాదాపు రోజు ఇరవై కిలోమీటర్లు రానుపోను నలభై కిలోమీటర్లు ప్రయాణిస్తున్నట్లు తెలిపారు.

## జూన్ 15 నుంచి తెలంగాణలో

# ఎస్ఐఆర్ ప్రక్రియ

- జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ ఓటర్ల ధృవీకరణ
- ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫామ్ లు అందజేయనున్న బీఎల్ వోలు
- జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల
- ఆన్ లైన్ లోనూ ఎన్యుమరేషన్ కు అవకాశం
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి




ప్రభాత గమనం, హైదరాబాద్ :

ఓటరు జాబితాలో అనర్హులను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను వెరిఫై చేస్తారని చెప్పారు.

### ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు

బీఎల్‌వోలు ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫామ్‌లు అందజేస్తారని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అందులో ఒక ఫామ్‌ను పూర్తి చేసి తిరిగి బీఎల్‌వోలకు అందజేయాల్సి ఉంటుందని, మరో ఫామ్‌ను అక్నాలెడ్జ్ కాపీగా ఓటరు దగ్గర ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో కూడా ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

### వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ సేవలు

voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా ఓటర్లు ఆన్‌లైన్‌లో ఎన్యుమరేషన్ చేసుకోవచ్చని సీఈవో వెల్లడించారు. పూర్తి చేసిన ఫామ్‌ల ఆధారంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేస్తామని చెప్పారు.

### జులై 31 నుంచి అభ్యంతరాల స్వీకరణ

డ్రాఫ్ట్ ఓటరు జాబితాను రాజకీయ పార్టీలకు అందజేయడంతో పాటు అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ఉంచుతామని తెలిపారు. జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, వాటిని పరిశీలించిన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించారని, దాదాపు పాతికేళ్ల తర్వాత మళ్లీ ఈ ప్రక్రియ చేపడుతున్నామని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# చట్టం ముందు అందరూ సమానులే

- విలువలకు పట్టం కట్టిన కేంద్రమంత్రి బండి సంజయ్
- తన కుమారుడిని పోలీసులకు అప్పగించి సరికొత్త రాజకీయ ఒరవడికి శ్రీకారం..
- రాజకీయ బలంతో కేసుల మాఫీ సంస్కృతికి స్వస్తి

హైదరాబాద్, (ప్రభాత గమనం):

రాజకీయాల్లో నైతిక విలువలు, చట్టబద్ధత అనేవి కేవలం వేదికల మీద చెప్పే మాటలు కావని, అవి ఆచరణలో చూపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరూపించారు. తన కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన కేసు విషయంలో ఆయన తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అధికార బలంతో కేసులను నీరుగార్చే ప్రయత్నం చేయకుండా, స్వయంగా తన కుమారుడిని పోలీసులకు అప్పగించడం ద్వారా ఆయన రాజకీయాల్లో ఒక అరుదైన ఉదాహరణగా నిలిచారు.



### ఆదర్శవంతమైన నిర్ణయం:

సాధారణంగా కీలక పదవుల్లో ఉన్న నాయకుల పిల్లలపై ఆరోపణలు వస్తే, ఆ ప్రభావంతో దర్యాప్తును పక్కదారి పట్టించడం చూస్తుంటాం. కానీ బండి సంజయ్ అందుకు భిన్నంగా వ్యవహరించారు. తండ్రిగా ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటనే అయినప్పటికీ, చట్టం ముందు అందరూ సమానులే అనే రాజ్యాంగ సూత్రాన్ని ఆయన గౌరవించారు. ఒక కేంద్ర మంత్రిగా ఉండి కూడా, చట్టపరమైన ప్రక్రియలో తలదూర్చకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

### రాజకీయాలకు కొత్త దిక్సూచి:

ఏ తండ్రి కూడా కోరుకోని ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో, గుండె నిబ్బరం చేసుకుని ఆయన తీసుకున్న నిర్ణయం నైతిక రాజకీయాలకు అద్దం పడుతోంది. "సాయి భగీరథ్ తప్పు చేశారా లేదా? ఆరోపణల్లో వాస్తవమెంత?" అనే విషయాలను పోలీసులు, న్యాయస్థానాలే తేల్చాల్సి ఉంది. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పోలీసులు విచారణ జరిపేందుకు ఈ నిర్ణయం మార్గం సుగమం చేసింది. మొత్తానికి, ఆలస్యంగానైనా బండి సంజయ్ తీసుకున్న ఈ నిర్ణయం అధికార గర్వంతో విర్రవీగే వారికి ఒక బలమైన సందేశాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేలా ఉంది.




## వీడిన జవహర్‌నగర్

# దోపిడీ కేసు మిస్టరీ

- 72 గంటల్లోనే నేపాలీ ముఠా అరెస్ట్!
- వృద్ధ దంపతులకు మత్తు ఇచ్చి, కట్టేసి 60 తులాల బంగారం దోపిడీ
- యూపీ సరిహద్దుల్లో నిందితులను అదుపులోకి తీసుకున్న మల్కాజిగిరి పోలీసులు

సికింద్రాబాద్/మల్కాజిగిరి (ప్రభాత గమనం):

సికింద్రాబాద్ జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విశ్రాంత ఉద్యోగి మురళీమోహన్ ఇంట్లో జరిగిన భారీ దోపిడీ కేసును మల్కాజిగిరి పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. కేవలం 72 గంటల వ్యవధిలోనే నేపాలీ ముఠా గుట్టురట్టు చేసి, కీలక నిందితులను ఉత్తరప్రదేశ్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు.

### నమ్మించి.. నట్టేట ముంచి..

నిందితులు అత్యంత పకడ్బందీగా ఈ దోపిడీకి స్కెచ్ వేశారు. సబీనా అనే మహిళ పనిమనిషిగా చేరి యజమానుల నమ్మకాన్ని పొందింది. ఈ నెల 12న తన పుట్టినరోజు వేడుకలంటూ యజమానులను నమ్మించి, ప్లాన్ ప్రకారం తన ముఠా సభ్యులైన మమత, రమేశ్‌లతో కలిసి ఇంట్లోకి ప్రవేశించింది. వృద్ధ దంపతులకు మత్తు పదార్థం ఇచ్చి అపస్మారక స్థితికి చేర్చారు. అనంతరం వారి కాళ్లు, చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి బీభత్సం సృష్టించారు. సుమారు 60 తులాల బంగారం, 15 కిలోల వెండి, నగదు మరియు మొబైల్ ఫోన్లను దోచుకున్నారు. నిందితులు పరారైన తర్వాత, బాధితులు దాదాపు 12 గంటల పాటు సాయం కోసం బందీలుగానే గడపడం గమనార్హం.

### ఛేదనలో పోలీసుల చాకచక్యం

కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు 250కి పైగా సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. నిందితులు ఆటో, స్కూటర్లలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లి, అక్కడి నుంచి దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నారు. బెంగళూరు, లక్నో, నేపాల్ బోర్డర్ ప్రాంతాల్లో గాలించి నలుగురిని అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు సీపీ తెలిపారు. ఇకపై ఎవరైనా తమ ఇళ్లలో పనిమనుషులను పెట్టుకునే ముందు వారి పూర్తి వివరాలను పోలీసులు రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నిక్షిప్తం చేయాలని సీపీ సుమతి సూచించారు. అపరిచితులను నమ్మి మోసపోవద్దని ఆమె హెచ్చరించారు.




## ఫ్రీగా సెల్‌ఫోన్ పంపించి

# రూ.77.75 లక్షలు టోకరా..!

- కొత్త తరహా సైబర్ మోసాలకు తెరలేపిన కేటుగాళ్లు
- మొబైల్ పార్సిల్ తో వ్యాపారిని బురిడీ కొట్టించిన నిందితులు
- ఎస్ ఎంఎస్ ఫార్వార్డింగ్ యాప్ తో ఖాతాల నుంచి డబ్బుల దోపిడి
- రూ.50 లక్షల క్రెడిట్ కార్డు మంజూరు పేరుతో వ్యాపారికి వల
- రూ.77.75 లక్షలు కాజేసిన ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్
- పశ్చిమ బెంగాల్ లో నిందితులను పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

ప్రభాత గమనం, హైదరాబాద్ :

సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు ఓటీపీలు, వాట్సాప్ లింకులు, ఫేక్ కాల్స్ ద్వారా ప్రజలను మోసం చేసిన కేటుగాళ్లు ఇప్పుడు నేరుగా మొబైల్ ఫోన్లనే పార్సిల్ పంపించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. తాజాగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరిగిన ఘటన పోలీసులనే విస్మయానికి గురిచేసింది. మాదాపూర్‌కు చెందిన 44 ఏళ్ల వ్యాపారవేత్త విజయ్ కుమార్‌ను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు, అతనికి ఫ్రీగా ఓ బ్రాండ్ న్యూ మొబైల్ ఫోన్ పంపించి ఏకంగా రూ.77 లక్షల 75 వేల 451 రూపాయలు కాజేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.

### రూ.50 లక్షల క్రెడిట్ కార్డు పేరుతో మోసం

నిందితుడు బాధితుడికి ఫోన్ చేసి తాను సిటీ బ్యాంక్ ప్రెస్టీజ్ క్రెడిట్ కార్డు విభాగానికి చెందిన రిలేషన్‌షిప్ మేనేజర్‌నని పరిచయం చేసుకున్నాడు. బాధితుడికి రూ.50 లక్షల లిమిట్‌తో క్రెడిట్ కార్డు మంజూరైందని నమ్మించాడు. అయితే కార్డు జారీకి టెలికమ్యూనికేషన్ వెరిఫికేషన్ అవసరమని చెప్పి, ఈ–సిమ్ స్థానంలో ఫిజికల్ సిమ్ తీసుకోవాలని సూచించాడు. దీంతో బాధితుడు ఎయిర్‌టెల్ స్టోర్ నుంచి కొత్త సిమ్ తీసుకున్నాడు. అనంతరం నిందితులు సిటీ బ్యాంక్ స్టిక్కర్ అంటించిన మోటరోలా ఫోన్‌ను బాధితుడి ఇంటికి పార్సిల్ పంపించారు. ఆ ఫోన్‌లో కొత్త సిమ్ వేయాలని, వెరిఫికేషన్‌కు 24 గంటలు పడుతుందని చెప్పారు.

### ఎస్ఎంఎస్ ఫార్వార్డింగ్ యాప్‌తో ఖాతాలు ఖాళీ

నిందితులు ముందుగానే ఆ ఫోన్‌లో ఎస్ఎంఎస్ ఫార్వార్డింగ్ యాప్ ఇన్‌స్టాల్ చేశారు. బాధితుడి ఫోన్‌కు వచ్చే బ్యాంక్ మెసేజ్‌లు తమకు చేరేలా సెట్ చేశారు. ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఖాతాల నుంచి విడతల వారీగా రూ.77.75 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. ఖాతాలో డబ్బు మాయం కావడంతో బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్‌స్పెక్టర్ కె. రామి రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు.

### పశ్చిమ బెంగాల్‌లో ముఠా అరెస్ట్

టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులు పశ్చిమ బెంగాల్‌లోని పండిత్‌పూర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. నెల రోజుల పాటు గాలింపు చేపట్టి సెలిమ్ మోండల్, సయ్యద్ హసీమ్ రజా, బన్సీధర్‌తో పాటు మొత్తం ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.15 లక్షల నగదు, 11 మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, 5 సిమ్ కార్డులు, సిటీ బ్యాంక్ లేబుళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు మరికొందరు సహకరించి ఉండొచ్చని అనుమానిస్తూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# భారీగా గంజాయి పట్టివేత

- పంతంగి టోల్ ప్లాజా వద్ద పట్టుకున్న పోలీసులు
- నకిలీ నంబర్ ప్లేట్‌తో యూపీకి తరలింపు
- సీట్ల కింద, డిక్కీలో దాచిన 431 కిలోల గంజాయి
- రూ.2.18 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- ఇద్దరు స్మగ్లర్ల అరెస్ట్.. మరో ఇద్దరు పరార్
- రాజమండ్రి నుంచి ఉత్తరప్రదేశ్‌కు అక్రమ రవాణా
- చాకచక్యంగా వ్యవహరించిన నార్కోటిక్స్, చౌటుప్పల్ పోలీసులు

**హైదరాబాద్, మే 16 ప్రభాత గమనం :**

రాచకొండ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ బృందం, చౌటుప్పల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. నకిలీ నంబర్ ప్లేట్‌తో గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠాను పోలీసులు భగ్నం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ.2 కోట్ల 18 లక్షల 75 వేల విలువైన సుమారు 431 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.సినిమా ఫక్కీలో చేజింగ్.. ఇద్దరు పరార్చౌటుప్పల్ డీఎస్పీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై కనకటి యాదగిరి, నార్కోటిక్స్ మరియు స్థానిక పోలీస్ సిబ్బంది పంతంగి టోల్ ప్లాజా వద్ద వ్యూహాత్మక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన మహీంద్రా ఎక్స్‌యూవీ వాహనాన్ని అడ్డుకున్నారు. పోలీసులను గమనించిన నిందితుల్లో ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. మిగిలిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా సీట్ల కింద, డిక్కీలో ప్రత్యేకంగా దాచిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. మొత్తం 431 కిలోల గంజాయిలో 5 కిలోల బరువున్న 83 ప్యాకెట్లు, 2 కిలోల బరువున్న 8 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు.రాజమండ్రి నుంచి యూపీకి తరలింపుప్రాథమిక విచారణలో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి పరిసర ప్రాంతంలో రాకేష్ అనే వ్యక్తి వద్ద గంజాయిని సేకరించి, నకిలీ నంబర్ ప్లేట్ అమర్చిన వాహనంలో ఉత్తరప్రదేశ్‌కు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు.ఈ కేసులో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్ జిల్లా లిషాడి గ్రామానికి చెందిన డ్రైవర్లు సలీమ్ (34), అమన్ (22)లను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు ప్రధాన నిందితులు అమీరోద్దీన్, ఫిరోజ్ పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను డీఎస్పీ మధుసూదన్ రెడ్డి అభినందించారు. నిందితులపై కేసు నమోదు చేసి, ఈ అంతరాష్ట్ర నెట్‌వర్క్‌కు సంబంధించిన ఇతర సభ్యులపై దర్యాప్తు వేగవంతం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



# ఆపదలో ఉన్న వారికి 'సమ్మిగౌడ్ ఫౌండేషన్' భరోసా

- నాగేంద్ర చారి కుటుంబానికి బియ్యం పంపిణీ
- బ్రెయిన్ స్ట్రోక్ తో ధనమ్మ మృతి.. కన్నీటిపర్యంతమైన కుటుంబం
- బాధిత కుటుంబానికి 75 కిలోల బియ్యం పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్
- అందుబాటులో లేకున్నా అండగా నిలిచిన సేవా గుణం..
- గ్రామస్తుల హర్షం

**కేసముద్రం, మే 16 :(ప్రభాత గమనం )**

కష్ట కాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకుంటూ 'సమ్మిగౌడ్ ఫౌండేషన్' మానవత్వాన్ని చాటుకుంటోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ గారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారిని ఓదార్చారు.మరుసటి రోజు ధనమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిపై స్థానిక వార్డు సభ్యులు పద్మ-వెంకన్న, తండా సంపత్ మరియు ఫౌండేషన్ సభ్యులు.. చైర్మన్ సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని కోరారు. దీనిపై సమ్మయ్య గౌడ్ సానుకూలంగా, అత్యంత వేగంగా స్పందించారు. తాను వ్యక్తిగతంగా అందుబాటులో లేకపోయినప్పటికీ, తన ఫౌండేషన్ అనుచరులు, గ్రామ పెద్దల ద్వారా బాధితులకు 75 కిలోల బియ్యాన్ని తక్షణ సహాయంగా అందజేశారు. "సమస్యల్లో ఉన్నప్పుడు తోడు నిలిచేవారే నిజమైన మనుషులు. సమ్మయ్య గౌడ్ గారు ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా, సమాచారం అందిన వెంటనే తమ వంతు సహాయం పంపించడం వారి సేవా నిరతికి నిదర్శనం."పుట్టెడు దుఃఖంలో ఉన్న నాగేంద్ర చారి, ఆయన కుమారులు రాజు చారి, పరిపూర్ణ చారి, శరత్ చారిలను ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ధైర్యం చెప్పారు. తల్లిని కోల్పోయిన ఆ పిల్లలకు తామున్నామనే భరోసా కల్పిస్తూ, భవిష్యత్తులోనూ ఫౌండేషన్ తరపున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఉప్పరపల్లి గ్రామంలో జరిగిన ఈ సేవా కార్యక్రమం స్థానికుల్లో మానవత్వాన్ని చాటిచెప్పింది.ఈ మానవతా సహాయ కార్యక్రమాల్లో 8వ వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న గౌడ్, 9వ వార్డు సభ్యులు తండా సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్నలతో పాటు అడప రమేష్, నాలాగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్, తండా రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాసటగా నిలిచారు.

# నూతన డీజీపీని కలిసిన భూపాలపల్లి ఎస్పీ

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ ని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి సివి ఆనంద్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిస్థితులు, కాళేశ్వరం పుష్కరాల బందోబస్తు ఏర్పాట్లు, పోలీసు శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యలపై వివరించారు. జిల్లా పోలీసుల పనితీరును అభినందించిన డీజీపీ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.



# ఎస్పీని కలిసిన సీఐ

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**



మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించి అనంతరం జిల్లా ఎ స్పీ డాక్టర్ శబరీష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధా న్యత ఇవ్వాలని ప్రజలకు సత్వర న్యాయం అందిం చేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. గ తంలో సీఐ రఘు అదిలాబాద్ టు టౌన్ హు స్నాబాద్ చేర్యాల సిద్దిపేట స్పెషల్ బ్రాంచ్ జనగా మ నర్సంపేట సిఐగా విధులు నిర్వహించారు.



# ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

- తుపాను హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: తహసీల్దార్ జి. వివేక్

**కేసముద్రం, మే 16 (ప్రభాత గమనం):**

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మరియు ధాన్యపు రవాణాపై శనివారం ఉదయం స్థానిక తహసీల్దార్ జి. వివేక్ అధ్యక్షతన అధికారుల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం మరియు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యంగా ఈ సమావేశం సాగింది.ఈ కీలక సమావేశంలో మండలంలోని అన్ని (11) పీపీసీ కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు, సీఈఓలతో పాటు మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలు, ఐకేపీ ఏపీఎం, స్థానిక సీఐ సత్యనారాయణ, ఎస్సై కె. క్రాంతి కిరణ్, నాయబ్ తహసీల్దార్, గిర్దావర్లు, జీపీఓలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులకు, కేంద్రాల నిర్వాహకులకు తహసీల్దార్ పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.మండలంలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎండ, వానల నుండి రక్షణ కల్పించేలా టెంట్ సౌకర్యం, తాగునీరు మరియు విద్యుత్ వసతులను కచ్చితంగా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. కేంద్రానికి వచ్చే ప్రతి రైతు ధాన్యం వివరాలను, రాకను రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, ప్రతిరోజూ తేమ శాతాన్ని పరీక్షించాలన్నారు.ధాన్యంలో తేమ శాతం నిబంధనల ప్రకారం 17 శాతం రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వాహనాల్లో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. ధాన్యాన్ని తూర్పార పట్టిన తర్వాతే కాంటా (తూకం) వేయాలని, తూకంలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని, వాస్తవ బరువునే బిల్లుల్లో నమోదు చేయాలని నిర్దేశించారు."ట్యాబ్ ఎంట్రీలలో 'సన్న రకం' అని నమోదు చేసి, మిల్లులకు 'దొడ్డు రకం' ధాన్యాన్ని పంపితే సహించేది లేదని తెలిపారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే సంబంధిత సెంటర్ ఇన్‌ఛార్జ్‌లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తహసీల్దార్ హెచ్చరించారు.ప్రస్తుతం వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడవకుండా ఉండేందుకు కేంద్రాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 50 టార్పాలిన్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వర్షం వచ్చే సూచనలు ఉంటే వెంటనే కుప్పలపై టార్పాలిన్లు కప్పి సురక్షితంగా ఉంచాలని తెలిపారు.పల్లపు ప్రాంతాల్లో ఉన్న ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు చేరకుండా పారలతో కాలువల మాదిరిగా తవ్వి నీరు బయటకు పోయేలా చూడాలని తెలిపారు.ధాన్యం తరలింపును వేగవంతం చేయడానికి స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ధాన్యం రవాణాలో ఇబ్బందులు ఎదురైనా, గన్నీ బ్యాగుల కొరత ఉన్నా, లేదా ఇతర ఏ సమస్య వచ్చినా రైతులు, నిర్వాహకులు కింద పేర్కొన్న అధికారులను ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. వెంటనే ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.జి. వివేక్ (తహసీల్దార్): 7995074780, సత్యనారాయణ (సీఐ, కేసముద్రం): 8712667630, కె. క్రాంతి కిరణ్ (ఎస్సై): 8712569541. రైతులు పండించిన ప్రతి గింజనూ సురక్షితంగా కొనుగోలు చేసి, మిల్లులకు చేర్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా తహసీల్దార్ పిలుపునిచ్చారు.

# ఇంధన ధరల పెరుగుదలపై గార్లలో సీపీఐ వినూత్న నిరసన

**గార్ల, మే 16 (ప్రభాత గమనం) :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక చేపల మార్కెట్ సెంటర్‌లో శనివారం వినూత్న నిరసన చేపట్టారు. సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర వ్యహించారు. ఈ సందర్భంగా నిరసనకారులు ఇంధన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబూని, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పెద్దపెట్టున నినాదాలు చేశారు. చేపల మార్కెట్ సెంటర్ వద్ద ప్రజలను ఆకట్టుకునేలా వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తూ, సామాన్యుడిపై పడుతున్న భారానికి ఈ ధరల పెంపే కారణమని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మాట్లాడుతూ... అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ, ఇక్కడ మాత్రం పన్నుల పేరుతో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటుతున్నాయని, రవాణా ఛార్జీలు పెరిగి సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





# మహిళల భద్రత అందరి బాధ్యత

- షీ టీం ఎస్ఐ సునంద
- అయ్యగారిపల్లిలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు సూచనలు
- బాల్య వివాహాల నిర్మూలనలో అందరి బాధ్యత అవసరం
- ఉపాధి హామీ కార్మికులకు ట్రాఫిక్, సైబర్ భద్రతపై అవగాహన

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి శబరిష్ ఆదేశాల మేరకు శనివారం కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యగారిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న మహిళా, పురుష కార్మికులు మరియు గ్రామ ప్రజలకు మహబూబాబాద్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ మహిళల భద్రత, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు, ఫోన్ కాల్స్, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ వేధింపులపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక సమస్యలను వివరిస్తూ వాటి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటింపు, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్య, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఈ సందర్భంగా షీ టీం నెంబర్ 8712656935, అత్యవసర నెంబర్లు 100/112, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, మహిళ హెల్ప్‌లైన్ 181/1091, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 160 మంది ఉపాధి హామీ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్ తదితరులు హాజరయ్యారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

- నేడు మానుకోటలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సదస్సు
- కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపు
- అంబేద్కర్ సెంటర్ లో కరపత్రాల ఆవిష్కరణ

**కేసముద్రం,మే 16 (ప్రభాత గమనం) :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద కళాశాలలో జరగబోయే 'న్యూ డెమోక్రసీ జిల్లా సదస్సు'ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా సామాన్యుల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత కోటీశ్వరులుగా మారుతున్నారని విమర్శించారు.గత 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలను, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం మరింత వేగంగా అమలు చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. దేశ కార్మికులు రక్తం, చెమట చిందించి నిర్మించిన సుమారు 331 ప్రభుత్వ రంగ సంస్థలను, రూ. 20 లక్షల కోట్ల విలువైన ఆస్తులను బడా కార్పొరేట్ సంస్థలకు, బహుళజాతి కంపెనీలకు కారుచౌకగా కట్టబెట్టారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత కరువై, కట్టుబానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. అలాగే, ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.దేశంలో నేటికీ 60 శాతం భూమి భూస్వాములు, ధనవంతుల చేతుల్లోనే ఉందన్న ఆయన, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ, మార్క్‌ఫెడ్, సీసీఐ కేంద్రాలు రైతులను ఆదుకోవాల్సింది పోయి, దళారులతో కుమ్మక్కై దోపిడీ కేంద్రాలుగా మారాయని విమర్శించారు. మధ్య భారతంలోని ఆదివాసీలను వారి సొంత ప్రాంతాల నుంచే వెళ్లగొడుతూ పాలకులు ఖనిజ సంపదను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు.తెలంగాణ విభజన చట్టం ప్రకారం సీతారామ ప్రాజెక్టు ద్వారా 'బయ్యారం పెద్ద చెరువు'ను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చాలని, తద్వారా స్థానిక రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందించాలని భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే మహబూబాబాద్‌లో 'రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో'ను తక్షణమే ఏర్పాటు చేసి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. సదస్సుకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మరియు ప్రజాసంఘాల జిల్లా, మండల నాయకులు పెద్ద మౌలాన, చిన్న మౌలాన, కరీం, ఇమామ్, హుస్సేన్, చిన్న హుస్సేన్, సైదాబి, బీబీ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై
# కఠినంగా వ్యవహరించాలి

- ములుగు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- చెక్ పోస్టుల్లో ఆకస్మిక తనిఖీ

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

ములుగు జిల్లా మల్లంపల్లి మరియు పస్ర వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ లను జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకెన్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో పశువుల అక్రమ రవాణా జరగకూడదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని, ఎవరు కూడా విధులలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. పశువుల రవాణా చేసే వ్యక్తుల వద్ద సరైన పత్రాలు ఉన్నాయా లేదా అని నిచ్చితంగా తనిఖీ చేయాలని సూచించారు. తనిఖీ చేసిన వాహనాలు వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. చెక్పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలలో డిఎస్పి రవీందర్ ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, పస్ర సీఐ దయాకర్, ములుగు సీఐ సురేష్ మరియు ములుగు ఎస్సై ఉపేందర్, పస్ర ఎస్సై తాజుద్దీన్ పాల్గొన్నారు.





## డెంగీ నిర్మూలనపై
# అవగాహన ర్యాలీ

**మహబూబాబాద్, మే16(ప్రభాత గమనం):**

జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ ఇది మానవ ప్రేరేపిత వ్యాధి అని దోమల వృద్ధికి అనుకూల మైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తున్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని, డెంగీ వ్యాధి సోకిన 60శాతం వ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..డెంగ్యూ నివారణ, నియంత్రణలో ప్రజలకు భాగ స్వామ్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని, ఈ క్రమంలోనే ఏటా మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సంవత్సరం నినాధం " యునైట్ ఆక్ట్ ఎలిమినేట్ " గా నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డిపిఎంఓ వాల్య, ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఎంపిహెచ్ఈఓ తోట శ్రీనివాస్, హెల్త్ సుపెర్వైజర్ ఫహీముద్దీన్, కౌన్సిలర్ రమేశ్ మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం లు , హెల్త్ అసిస్టెంట్ లు ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ సర్కార్కు తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞతలు

- అమరవీరులు, ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి
- గార్ల మండల కేంద్రంలో ఉద్యమకారుల సంఘం సమావేశం

**గార్ల, మే 16 (ప్రభాత గమనం) :**

తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. శనివారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఒక ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలు అమూల్యమైనవని కొనియాడారు. వారి త్యాగాలను వృధా కానివ్వకుండా, ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం కమిటీ వేయడం హర్షణీయమన్నారు."తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలను, ఉద్యమం వల్ల అంగవైకల్యానికి గురైన వారిని, జైలు జీవితం గడిపి తీవ్రమైన కేసులతో ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయిన వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో ఇచ్చిన హామీల ప్రకారం.. కేసుల తీవ్రతను బట్టి ప్రతి ఒక్క ఉద్యమకారుని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలి భూక్య నాగేశ్వరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల కుమార్ గౌడ్, గార్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లలమర్రి వీరస్వామి, నియోజకవర్గ నాయకులు మోతుకూరి విద్యాసాగర్, షేక్ యాకూబ్ పాషా పాల్గొన్నారు.



## పొదుపు మంత్రంతో
# దేశాభివృద్ధి ఎలా సాధ్యం?

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం
- ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలి
- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ.రాఘవులు
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసన

**మహబూబాబాద్, మే16(ప్రభాత గమనం):**

చెబుతున్న పొదుపుమంత్రంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని సీపీఐ(ఎం) పొలిట్బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ, గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. 'మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి..పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి...తగ్గించాలి..' అని నినాదాలు చేశారు. బీవీ.రాఘవులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మరోమారు పెంచిందనీ, గతంలో గ్యాస్ ధరలను రెండు దఫాలుగా పెంచిందని విమర్శించారు. ఈ ధరల పెంపు దేశ ఆర్థిక వ్యవస్థపైనా, సామాన్య ప్రజానీకంపైనా తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు. ఇప్పటికే ధరలు పెరిగిపోయి. అనేక పరిశ్రమలు దెబ్బతిని కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. దేశం నేడు తీవ్రమైన దుర్భర పరిస్థిలో ఉందని చెప్పారు. ఇరాన్– అమెరికా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చూపడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అప్పుడే చెప్పామనీ పొదుపుమంత్రం చెప్పి పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్నకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు ధరలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకుముందు పొదుపు చర్యలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. యుద్ధం చేస్తున్న వారికి మద్దతిచ్చేలా మోడీ విదేశీ పర్యటనలు ఉంటున్నాయని విమర్శించారు. హర్మూజ్పై అమెరికా దిగ్బంధనం విరమించుకునేలా కేంద్రం ఒత్తిడి తేవాలని కోరారు.

## లొంగిపోయిన మావోయిస్టులకు
# రూ.55.60 లక్షల రివార్డులు

- అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, మే16(ప్రభాత గమనం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మావోయిస్టు పార్టీలో పనిచేసి ఇటీవల లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిసిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన చేతుల మీదుగా అందజేశారు. ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లలోని 10 మంది సభ్యులకు మొత్తం రూ.55,60,000లను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. మావోయిస్టు పార్టీలో వారు నిర్వహించిన బాధ్యతలు, క్యాడర్ స్థాయిని ఆధారంగా చేసుకుని తెలంగాణ ప్రభుత్వం ఈ రివార్డులను ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. రివార్డులు అందుకున్న వారిలో ఒకరు స్టేట్ కమిటీ మెంబర్, ఒకరు డివిజనల్ కమిటీ మెంబర్, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు దళ సభ్యులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు లొంగిపోయిన సభ్యుల ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన నగదును విలాసాలకు వినియోగించకుండా, జీవనోపాధికి ఉపయోగపడే విధంగా సక్రమంగా ఖర్చు చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై మరింత మంది మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి పునరావాసంతో పాటు ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రయోజనాలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.



## యువత మత్తు పదార్థాలకు
# దూరంగా ఉండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

యువత మత్తు పదార్థాలకు జోలికి పోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శనివారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాలు,సైబర్ క్రైమ్, చైన్ స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు, మహిళలపై వేధింపులు, సిసి కెమెరాల ఏర్పాటు లాంటి అంశాలపై జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారం మారుతుందని, ఎవరైనా డ్రగ్స్ విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దని,సైబర్ నేరగాళ్ళతో అప్రమత్తం వుండాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ గమ్యాస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని, రాష్ట్రంలో మహిళల భద్రత కోసం షీ టీం ఏర్పాటు చేయబడిందని, నేరాల నియంత్రణ కోసం ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాణించిన విద్యార్థులను పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ఏసీపీ లు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ మహేందర్, ఎస్. ఐలు దేవేందర్, రవితో పాటు డాక్టర్లు ప్రహసీత్ , ప్రశాంత్, సామాజిక వేత్త ఆచార్య హసన్ పర్తి మండల సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో మోటకొండూర్ అసిస్టెంట్ లైన్మెన్

- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన పప్పుల రమేష్
- రూ. 35 వేలు డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన రైతు

**యాదాద్రి భువనగిరి, మే 16 (ప్రభాత గమనం):**

యాదాద్రి భువనగిరి జిల్లాలో అవినీతి చేప ఏసీబీ అధికారులకు చిక్కింది. వ్యవసాయ పనుల కోసం రైతు నుంచి లంచం డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ ఉద్యోగిని నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు శనివారం రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. మండల పరిధిలోని మోటకొండూర్లో అసిస్టెంట్ లైన్మెన్ (ALM)గా పనిచేస్తున్న పప్పుల రమేష్, ఒక రైతు తన వ్యవసాయ బావి వద్ద కొత్తగా ట్రాన్స్ఫార్మర్ బిగించుకునేందుకు అనుమతులు, ప్రక్రియ పూర్తి చేసేందుకు రూ. 35వేలు లంచం డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధిత రైతు నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.



### వల పన్ని పట్టుకున్న అధికారులు

బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం పక్కా ప్రణాళికతో వల పన్నారు. రైతు నుంచి రమేష్ లంచం నగదు తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. నిందితుడి నుంచి నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, అతడిపై కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం హైదరాబాద్లోని నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు.

## లంచ్ బాక్స్ తో సచివాలయానికి
# సీఎం జోసెఫ్ విజయ్

- సాధారణ ఉద్యోగిలా సీఎం సరికొత్త పంథా..!
- సమయపాలనతో ఆకట్టుకుంటున్న తమిళనాడు ముఖ్యమంత్రి

**హైదరాబాద్, మే16(ప్రభాత గమనం) :**

తమిళనాడు రాజకీయాల్లో చారిత్రక విజయం సాధించి, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు సి. జోసెఫ్ విజయ్, తన విలక్షణమైన పనితీరుతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఆయన అనుసరిస్తున్న క్రమశిక్షణ, సమయపాలన రాష్ట్ర అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే 10న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి పావుగంట ముందే చెన్నైలోని సెయింట్ జార్జ్ కోటలో ఉన్న సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇంటి నుంచి స్వయంగా లంచ్ బాక్స్ తెచ్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భోజన విరామ సమయంలో కూడా తన ఛాంబర్కే పరిమితమై, భోజనం ముగించి వెంటనే తిరిగి విధుల్లో నిమగ్నమవుతున్నారు.




Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374